కవితా కౌముది

# లేఖిని

కే.వి. బలరామ మూర్తి

గణపతి చేతను చిక్కితి
వ్యాసుడు మేధ మధించగ
ధారగ కవితా గాథలు
ఆగక చెప్పుచునుండగ
అలవక సొలవక అలవోకగ నడచితి
నా దారిన భగవానుడు అడుగులనిడి
భారతముగ నవతరించె
ఆహా! ఏమీ భాగ్యము!
వాల్మీకి వాక్కు చేతను  నా చేతను వ్రాయించెను
రామాయణ కావ్యమట రసరమ్య కథా రచనము
పారాయణమాయె  నింటింటను
ఆహా! ఏమీ భాగ్యము!
భవభూతి భాస కాళిదాసాదులు
పోతన శ్రీనాథ విశ్వనాథ
శ్రీశ్రీ జాషువ కవులందరు
ప్రముఖులయిరి నా వల్లనె
ఆహా! ఏమీ భాగ్యము!
రచయిత రచయిత్రులంత  భావములుప్పొంగినంత
వెంటనె చేయింతురు   నా చేతను నవలా గానము
నాటక విన్యాస బ్రహ్మలు
కందుకూరి గురజాడ ఆత్రేయాదులు
నవరసముల నన్నుముంచి నా చేతను
వ్రాయించినంత   రంగస్థల భాసురులంత
నటియించి శొభాఘలొంది
నా పేరును నిలబెట్టిరి
ఆహా! ఏమీ భాగ్యము!
ఇదియంతయు ఆటులుండగ
నన్నిడ్చిరి ప్రేమ పేరున  లేఖలు వ్రాయించిరి
హా! ప్రేయసి ప్రేమలంటును
మాటలు చిలకల పలుకులు సిగ్గులు మల్లెల మొగ్గలు
కంఠము శంఖము , కన్నులు చేపలు
నడకలు హంసలు , ఇంకా ఏవో ఏవో
నాకూ సంతోషమాయె తనువంతా పులకలాయె
ఇంతలో ఏమాయనేమో!
తన చావుకు బాధ్యురాలు
ప్రేమే ప్రేమే ప్రేమే అంటూ నా చేతను వ్రాయించి తాను
ప్రేమికుని ఆత్మహత్య!
న్యాయస్థానపు గదిలో   బోనున ముద్దాయి దీనత
న్యాయాధీసుని చేతిన   వణుకుచుంటి సరితూగక
మెల్లగ అక్షరా శ్రువులు   రాల్చెను న్యాయాధీసుడు
బోనున ముద్దాయి కూలె   ఉరిశిక్ష ఉరుము ధాటికి
ఇన్నినాళ్ళ నా పాపానికి
శిక్ష విధించెను న్యాయాధీసుడు
విరిచి వేసె నా పాళీ తలను
తలరాతలు మార్చను తరమా?
న్యాయానికి అందరు ఒకటే.

★★★★★★★★★★★★

# బుజ్జాయి

పవన్ కుమార్ గజవల్లి

నల్ల పిల్లి నల్ల పిల్లి వచ్చిపోయింది
మాఇంట్లో పాలన్నితాగిపోయింది
నల్ల పిల్లి ఢాం ఢాం నల్ల పిల్లి ఢాం ఢాం
నల్ల పిల్లి ఢాం ఢాం నల్ల పిల్లి ఢాం ఢాం
అల్లరి కోతి అల్లరి కోతి వచ్చి పోయింది
మా మామ్మ కళ్ళజోడు తీసుకెళ్ళింది
అల్లరి కోతి ఢాం ఢాం అల్లరి కోతి ఢాం ఢాం
అల్లరి కోతి ఢాం ఢాం అల్లరి కోతి ఢాం ఢాం
చిట్టి ఎలుక చిట్టి ఎలుక వచ్చిపోయింది
మాఇంట్లో బట్టలన్నీ కొరికి పోయింది
చిట్టి ఎలుక ఢాం ఢాం  చిట్టి ఎలుక ఢాం ఢాం
చిట్టి ఎలుక ఢాం ఢాం చిట్టి ఎలుక ఢాం ఢాం
మేక పిల్ల మేక పిల్ల వచ్చిపోయింది
పెరటి లోని మొక్కలన్ని తొక్కి పోయింది
మేక పిల్ల ఢాం ఢాం మేక పిల్ల ఢాం ఢాం
మేక పిల్ల ఢాం ఢాం మేక పిల్ల ఢాం ఢాం
చిట్టి చిలుక చిట్టి చిలుక వచ్చిపోయింది
మా పెరటి జామకాయలు కొరికి పోయింది
చిట్టి చిలుక ఢాం ఢాం చిట్టి చిలుక ఢాం ఢాం
చిట్టి చిలుక ఢాం ఢాం చిట్టి చిలుక ఢాం ఢాం
ఉడుత పిల్ల ఉడుత పిల్ల వచ్చిపోయింది
మా ఇంట్లో బాదం పప్పు తినిపోయింది
ఉడుత పిల్ల ఢాం ఢాం ఉడుత పిల్ల ఢాం ఢాం
ఉడుత పిల్ల ఢాం ఢాం ఉడుత పిల్ల ఢాం ఢాం

గున్న ఏనుగు గున్న ఏనుగు వచ్చిపోయింది
ఇంటి ముందు మామిడి కొమ్మను విరిచి పోయింది
గున్న ఏనుగు ఢాం ఢాం గున్న ఏనుగు ఢాం ఢాం
గున్న ఏనుగు ఢాం ఢాం గున్న ఏనుగు ఢాం ఢాం
చిన్ని కుక్క చిన్ని కుక్క వచ్చిపోయింది
అమ్మ పెట్టిన అన్నమేమొ తినిపోయింది
చిన్ని కుక్కకు జై జై చిన్ని కుక్క  కు జై జై
చిన్ని కుక్కకు జై జై చిన్ని కుక్క కు జై జై
తెల్ల ఆవు తెల్ల ఆవు వచ్చి పోయింది
నాన్న తెచ్చిన లేత గడ్డి తినిపోయింది
తెల్ల ఆవుకు జై జై తెల్ల ఆవుకు జై జై
తెల్ల ఆవుకు జై జై తెల్ల ఆవుకు జై జై
గంగిరెద్దు గంగిరెద్దు వచ్చి పోయింది
మామ్మ ఇచ్చిన ఇనామేమో తీసుకెళ్ళింది
గంగిరెద్దుకు జై జై గంగిరెద్దుకు జై జై
గంగిరెద్దుకు జై జై గంగిరెద్దుకు జై జై
చెవులపిల్లి చెవులపిల్లి వచ్చి పోయింది
తాత విసిరిన క్యారెట్లేమో తినిపోయింది
చెవులపిల్లికి జై జై చెవులపిల్లికి జై జై
చెవులపిల్లికి జై జై చెవులపిల్లికి జై జై
ఎలుగు పిల్ల ఎలుగు పిల్ల వచ్చి పోయింది
మా ఇంటి దగ్గరేమో నాట్యం చేసింది
ఎలుగు పిల్లకు జై జై ఎలుగు పిల్లకు జై జై
ఎలుగు పిల్లకు జై జై ఎలుగు పిల్లకు జై జై

★★★

# చీకటి తోరణాలు
## సుజాత పి.వి.ఎల్

అంతులేని
అన్వేషణ కొనసాగిస్తూ ఉన్నాను..
నిశి కమ్మిన ఆకాశంలో
నిర్లిప్తంగా..
చేజారిన ఉదయం
పశ్చిమ దిశగా కదిలింది..
అలజడి రేపే ఆలోచనలు
ఆఖరి గమ్యాన్ని నిర్దేశిస్తున్నట్టుగా..
అరమోడ్పు కనులు
నీకై ఎదురుచూస్తున్నాయి..
అస్తమిస్తున్న అరుణకిరణాలుగా..
తడి బారిన నయనాలకు
చీకటి తోరణాలు కట్టినట్టు..
శిధిలమై జారిపోతున్న క్షణాలను
పదిలంగా పట్టుకునే ప్రయత్నం
చేస్తున్నాను..
ఒంటరితనపు వెన్నెలలో..
నిరీక్షణావేదనతో..
మనసుని మభ్య పెడుతూంటే..
చే జార్చిన హృదయం
పదే పదే నాలో మెలిసింది..
బాధో..భారమో తెలియని
సందిగ్ధ భావనలో..!

****

# అపేహ
## కవితా ప్రసాద్

నిన్ను తాకాలనుకొన్నాను
నింగివై పోయావు

నిన్ను ముద్దాడాలనుకొన్నాను
నిప్పువై పోయావు

నిన్ను కౌగిలించాలనుకొన్నాను
సెలయేరువైపోయావు

నిన్నెత్తుకోవాలనుకొన్నాను
భూగోళమైపోయావు

నిన్ను గట్టిగా బంధించాలనుకొన్నాను
గాలివైపోయావు

అలవిమాలిన ప్రేమలన్నీ
ఇలాగే అఘోరిస్తాయి,

పాంచభౌతికాల కెప్పుడూ
అడుగుల కందని
అనాలోచితపుటాశలే!

ఊర్ధ్వమూల మధశ్శాఖా
తరుచర చేష్టలే!

★★★

# రసరేఖలు

శ్రీధర్ బచ్చోటి

సంతసము గొల్పెడు ప్రభాతసమయమందు
ధరణి సర్వము బహుళసౌందర్యమయము
బాలభానుని కరముల స్పర్శతోడ
పులకరించును శిశువట్లు పుడమితలము

ఉదయకిరణమా! వినిపింపుమొక్క మాట
ఇది నిజమటంచు నీ యెలుగెత్తి పలుకు
వినిన వారెల్ల చెవియొగ్గి వినెడు వరకు
చిత్తమందున్న మాటను చెప్పుమిపుడు

చేదు నిజములు వినివిని చెదరె మనసు
కర్ణపేయమౌ చక్కని కబురు తెమ్ము
మంచిమాటను చెప్పిన మనసు మురియు
వెలుగు త్రోవల చూప జీవితము తనియు

కాకమరచెనప్పుడు కావుకావుమంచు
వినదగని వార్తలే ప్రతిదినము నాడు
చెప్పుమికపైన నిండు రోచిస్సులంచు
గడచిపోయిన రోజులు కలలటంచు

వెనుదిరిగినట్టి రుగ్మత వెడలునంచు
తిరిగి రానేరదని మాకు తెలుపుమిపుడు
ఇంత యానందమును మరికొంత యాశ
మదిని నిండగ చెప్పుము మంచిమాట

COMMENTS